RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 247 పేజీలు - 08 బుధవారం 30 జులై 2025

## జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలుస్తాం: పొన్నం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై29:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉందని వివరించారు. పలువురు నేతలు జూబ్లీహిల్స్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు-పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇస్తే వారే పోటీ- చేస్తారని తెలిపారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిపై సర్వే జరుగుతోందని వెల్లడించారు. అభ్యర్థులు ఎవరున్నా.. అందరూ కలిసి పనిచేస్తారని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో



ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేస్తున్నమంచి పనులే గెలిపిస్తాయని అన్నారు. బిఆర్ఎస్‌ను ఎవరూ నమ్మడం లేదన్నారు.



## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు

పాతికేళ్ల అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించాలి

మెట్రో పనులను వేగవంతం చేయాలి

ఎంఏయూడి సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై29:** హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమిక్ష సమావేశం మిగతాది 2లో...

## కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ

ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ది చెప్పాం

సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి

కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు

ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం

సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు

హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు

ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 29:**'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో రెండో రోజు చర్చలు వాడీవేడీగా సాగాయి. ప్రతిపక్షం సంధించిన ప్రశ్నలకు ప్రధాన పక్షమైన మోడీ బృందం దీటుగా బదులిచ్చింది. మంగళవారం జరిగిన చర్చలో ప్రధాని నరేంద్ర మోడీ సహా హెూం మంత్రి అమిత్ షా ప్రతిపక్షాల అభ్యంతరాలను కొట్టిపారేశారు. సభ్యులందరి సమక్షంలో కాల్పుల విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమేయం లేదని మోడీ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిందని ప్రధాని మిగతా2లో...



## పదండి ప్రజల్లోకి..

### స్థానిక ఎన్నికల్లో గెలిచి తీరాల్సిందే: మీనాక్షి నటరాజన్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై29:**'స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని ..' ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులకు, మిగతాది 2లో...

## భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

పెద్దిరాజు తదితరులు వేసిన పిటిషన్ తిరస్కరణ

ఫిర్యాదుదారుకు కోర్టు నోటీసులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై29:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీం కోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను మిగతాది 2లో...

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

ప్రాజెక్టుల్లో పేరుకున్న

పూడికను తొలగిస్తాం

26 లక్షల ఎకరాలకు

సాగునీరు అందిస్తున్న సాగర్

మంత్రి అడ్లూరితో కలసి

సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/నాగార్జునసాగర్,జూలై29:** రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖల మిగతాది 2లో...

## కాళేశ్వరం నివేదిక సిద్ధం

సీల్డ్ కవర్‌లో సిద్ధం చేసిన పిసి ఘోష్ కమిషన్

త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై29:**కాళేశ్వరం కమిషన్ నివేదికను పీసీ ఘోష్ కమిషన్ త్వరలోనే ప్రభుత్వంకు ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచారు. దాదాపు 500 పేజీలతో తుది నివేదికను కమిషన్ ఇవ్వనుంది. 3 వేల పేజీలతో మొత్తం డాక్యుమెంట్‌ను సిద్ధం చేసిన ట్లు తెలుస్తోంది. ఆగస్టు ఒకటి లేదా రెండో తేదీన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి నివేదికను స్వీకరించి..ప్రభుత్వానికి మిగతాది 2లో...




## గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి పాండే

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై29:** కేంద్ర ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి.పాండే నియమిస్తూ కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మిగతాది 2లో...

## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి : కేసీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై29:** రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించ నున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందే అని కేసీఆర్ తేల్చిచెప్పారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ మిగతాది 2లో...

## 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత..



### స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి : కేటీఆర్

**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల,జూలై29:** 20 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సిరిసిల్లలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు.మీ అందరిలో ఒకడిగా ఉంటాను. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు మంచిరోజులు రాబోతున్నయి. ఇప్పుడు ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలి. బూత్ స్థాయిలో మెజారిటీ తీసుకురావాలి. ఎంత పెద్ద నాయకుడైన ఊర్లో మెజారిటీ తీసుకురావాలి. చినుకు చినుకు కలిసి వరద అయినట్లు ప్రతి ఒక్క ఓటును రాబట్టుకోవాలి. పోయిన కాడనే వెతుక్కోవాలి.. మళ్లీ గులాబీ జెండా ఎగురవేయాలి. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాలంటే ప్రతి సీటు గెలవాలి అని కేటీఆర్ మిగతాది 2లో...

## యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

లెక్కకు మిక్కలిన యూరియా ఎక్కడుంది

ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా

ఖమ్మం ఇక బిజెపి అడ్డా కాబతోంది

బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల

జిల్లా పర్యటనలో కార్యకర్తల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**తొలి అక్షరం/ఖమ్మం,జూలై29:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేందప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. మిగతాది 2లో...

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.' దయచేసి దాడులు ఆపండి' అని పాక్ డీజీఎంఓ మన డీజీఎంఓను వేడుకోవడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించామని సభకు మోడీ వివరించారు.భారత్, పాకిస్థాన్ యుద్ధం విరమణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాత్ర లేదని ప్రధాని ధైర్యంగా చెప్పాలని కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. మోడీకి దమ్ముంటే ట్రంప్ అబద్ధాలకోరు అని సభా వేదికగా చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత సవాల్‌ను స్వీకరించిన మోడీ తమకు యుద్ధం ఆపాలని ఏ దేశాధినేత చెప్పలేదని స్పష్టం చేశారు. అంతేకాదు ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనకు మూడు నాలుగు సార్లు కాల్ చేసి.. పాక్ భారీ దాడికి సిద్ధమవుతోందని హెచ్చరించారని మోదీ అంగీకరించారు. కానీ, తాను మాత్రం మేము పాక్‌కు దీటుగా బదులిస్తామని ఆయనతో చెప్పినట్టు ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.**ఆ పార్టీ కారణంగానే..**ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచం మద్దతు తమకు లభించిందని, కానీ కాంగ్రెస్ మద్దతు లభిచండం లేదని మోడీ అన్నారు. అంతేకాదు ఆ పార్టీ కారణంగానే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కోల్పోయామని ఆయన విమర్శించారు. పీఓకే ఒక్కటే కాదు సింధు జలాల ఒప్పందం కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, మాజీ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్‌కు డ్యాంలు కట్టుకునేందుకు డబ్బులు కూడా పంపారని మోడీ ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి వ్యవస్థను పటిష్టం చేశామని ప్రధాని సభికులకు తెలియజేశారు.ఆపరేషన్ సిందూర్‌తో దాయాదికి భారత్ మూడు విషయాల్ని చాలా స్పష్టంగా అర్థమయ్యేలా చేసిందని మోడీ అన్నారు. ఒకవేళ భారత్‌పై ఉగ్రదాడికి పాల్పడితే.. మేము మాదైన స్టయిల్లో.. సమయం చూసుకొని బదులిస్తాం. మా వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని పాక్ చేసే బ్లాక్ మెయిల్స్‌కు మేము వెరవం. ఇక మూడోది.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాన్ని.. ఉగ్రవాదులను మేము వేర్వేరుగా చూడము అని మోదీ పేర్కొన్నారు.

# పదండి ప్రజల్లోకి..

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులూ హాజరయ్యారు. అయితే ఆమె జిల్లాల వారీగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు పిసిసి అధ్యక్షుడుఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు.

# గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌గా బి.పి పాండే

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఆఫీసు తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించిన నేపథ్యంలో ప్రస్తుతం కొత్త ఛైర్మన్ ను నియమించడం పట్ల ఆసక్తి నెలకొంది. గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 2014 సెక్షన్ 85 కింద మే 28 ఏర్పాటు చేశారు. ఈ బోర్డు కేంద్ర జలశక్తి అధీనంలో పని చేస్తుంది. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వాటాల నిర్వహణ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారంపై ఇది పనిచేస్తుంది. కాగా ప్రస్తుతం బోర్డు చైర్మన్ గా ఏకే ప్రధాన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా కేంద్ర జలశక్తి శాఖ బి.పి.పాండేను కొత్త చైర్మన్ గా నియమించింది. తెలుగు రాష్ట్రాల మధ్య పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంపై కొత్త చైర్మన్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

# 20 నెలల్లోనే కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత..

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు.గత పదేళ్ళలో ప్రజలకు చేయాల్సిన పనులన్నీ చేశాము. ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయారు. రైతులకు కేసీఆర్ సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా ఇచ్చారు. కార్యకర్తలందరూ కలిసి పని చేయాలి. మనం కూసున్న చెట్టు కొమ్మను మనమే నరుక్కున్నాము. ప్రజలంతా బీఆర్ఎస్‌కే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి రైతు తినే పళ్ళెంలో మట్టి పోసుకున్నామని బాధపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు. రైతుబంధు రాదు, రైతు బీమా రాదు, బోనస్ రాదు. కానీ ఓట్లు ఉన్నప్పుడే నోట్లు వేస్తున్నాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రైతులకు యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రభుత్వం మోసం చేస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని మభ్యపెట్టారు. రిజర్వేషన్ల కోసం ఢిల్లీ పోయి ధర్నా చేస్తామంటున్నారు.. కూట్లే రాయి తీయనోడు ఏట్లే రాయి తీస్తామంటున్నారు. సీఎం చేతిలో ఉన్న పనులు చేయడం లేదు. రేవంత్ రెడ్డిని తిడితే.. బండి సంజయ్‌కి ఏం నొప్పి. తెలంగాణలో గులాబీ జెండా లేకుండా చేయాలి గోదావరి నీళ్లు ఆంధ్రకు వదిలేయాలి.. అనేది బండి సంజయ్, రేవంత్ రెడ్డి గూడుపుటాని. కేసీఆర్ ఉంటే నీళ్లు, నిధులు ఎవరికి పోనియ్యడనే దురుద్దేశ్యంతో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుట్రలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.కులం,మతం ముసుగులో మళ్ళీ మోసపోవద్దు. మహిళలకు 2500లు అన్నాడు హామీ ఏమైంది ఒక్కో మహిళకు రేవంత్ రెడ్డి 50వేలు బాకీ ఉన్నాడు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చోడిలా వ్యవహరిస్తున్నారు. సీఎం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఢిల్లీ పోయి రేవంత్ రెడ్డి పీకిందేమి లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఫాల్తూ మాటలు మాట్లాడుతున్నారు. సీఎం తిట్టుడు బంద్ చేస్తే నేను తిట్టుడు బంద్ చేస్తా. సీఎం దిక్కుమాలిన పనులు చేస్తున్నాడు. ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కడితే మళ్లీ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కార్యకర్తలు బేషజాలకు వెళ్లొద్దు అని కేటీఆర్ సూచించారు.

# భూ వివాదం కేసులో రేవంత్ రెడ్డికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించారు.ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు- సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు-, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ- స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిష్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది.పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ .. పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.పెద్దిరాజుతోపాటు- ఆయన తరఫు న్యాయవాది రితేష్ పాటిల్‌కు ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. కోర్టు సాక్షిగా పిటిషనర్ తరఫు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సీజేఐ.. పిటిషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితీష్ పాటిల్ కోరగా.. అందుకు సీజేఐ నిరాకరించారు. పిటిషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీసుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఆదేశించారు. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేస్తూ... విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

# రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు. తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు, అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

# కాళేశ్వరం నివేదిక సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటి ఆధారాలతో భారీ నివేదికను సిద్ధం చేశారు. కమిషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నిధులు విడుదల చేసినట్లు- పీసీ ఘోష్ కమిషన్ గుర్తించింది. విచారణ సందర్భంగా ఐఏఎస్ అధికారులు చెప్పిన అంశాలపై ప్రత్యేక ప్రస్తావన చేసింది. ఐఏఎస్, ఇంజనీర్లకు సమన్వయ లోపం ఉన్నట్లు- కమిషన్ గుర్తించింది. నాటి ప్రభుత్వ పెద్దలు నేరుగా క్షేత్రస్థాయి సిబ్బందితో సంప్రదింపులు చేయడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేకుండా పోయింది. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదు. పూర్తిస్థాయి అనుమతులు లేకుండానే డిజైన్ల మార్పు చేసినట్లు- గుర్తించారు. డీపీఆర్ మార్పులు, మొదట్లో చెప్పిన డీపీఆర్, తర్వాత డీపీఆర్లో మార్పులు, నిధుల సేకరణ ఎలా జరిగిందో వివరించే అవకాశం ఉంది. హైలెవల్ కమిటీ- అనుమతి లేకుండానే బడ్జెట్ రిలీజ్ గుర్తించింది. మూడు బ్యారేజీలకు సంబంధించిన ఆర్థిక పరమైన అంశాలను వేరువేరుగా పొందుపర్చింది. అధికారుల తప్పిందం అంశాలపై లీగల్ అంశాలతో సిఫార్సు చేసింది. బహిరంగ విచారణ సందర్భంగా సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో అంశాలను చేర్చింది. గతేడాది జూన్ నుంచి జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రత్యక్ష విచారణ చేపట్టింది. వందల అఫిడవిట్లు-, బహిరంగ విచారణలు, ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికలు, విజిలెన్స్, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గత ప్రభుత్వం ఆమోదించిన మంత్రి మండలి మినిట్స్, ప్రభుత్వం సమర్పించిన వేల పేజీల సమాచారాన్ని కమిషన్ పూర్తిగా పరిశీలించింది. అన్నింటి నుంచి కీలక ఆధారాలను కమిషన్ సేకరించింది. మూడు బ్యారేజీల్లో చోటు-చేసుకున్న లోపాలు, వాటికి సంబంధించిన ఆధారాలతో నివేదికను సిద్ధం చేసిందని తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌లు కమిషన్ విచారణకు హాజరైన విషయం తెలిసిందే.

# యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు.సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవాడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలి, కానీ అందులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించకూడదు. బీసీ బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చింది బీజేపీ మాత్రమే. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు. 'మొన్న బండి సంజయ్ చెప్పాడు.. ఇది బీసీ రిజర్వేషన్ కాదు, ముస్లింల రిజర్వేషన్ అని. మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

# మానవత్వం చాటుకున్న రాహుల్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 29:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 22 మంది పిల్లలను దత్తత తీసుకోవాలని ఆయన నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. దాడిలో 26 మంది టూరిస్టులు చనిపోయారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.



## అమీనాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ"

● జీవితాలను మార్చేది చదువు మాత్రమే: లాయర్ తుంపిళ్ళ శ్రీనివాస్




**తొలి అక్షరం/కేసముద్రం జులై 29:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థులకు సాదుల ముతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో నోట్ పుస్తకాలు,ఇతర సామగ్రి, కంకాల పద్మ,గారు మాజీ ఎంపిపి కేసముద్రం , కీర్తిశేషులు పూర్వ ప్రధానోపాద్యాయులు కంకాల మల్లయ్య జ్ఞాపకార్థం విద్యార్థిని ,విద్యార్థులకు స్కూల్ బూట్లు, మరియు టి సునీత రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయురాలు టై, బెల్టు , బ్యాడ్జిలను పంపిణీ చేశారు, సాధుల ముతయ్య చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సాదుల మనోజ్ ,ప్రధానోపాధ్యాయులు పత్తి వీరస్వామిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ..సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని, చదువు చాలా గొప్పదని విద్యార్థులకు వివరించారు,సాధుల ముతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యకమంలో ఉపాద్యాయురాలు వి లక్ష్మి, సి ఆర్ పి సుల్తానా , ఉపాధ్యాయుడు డాక్టర్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు




**తొలి అక్షరం/రామన్నపేట జులై 29:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు కు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయించి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చి దిశగా ప్రయత్నం చేయాలని ఆయను ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని గత అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, బత్తి రవీందర్ గౌడ్, ఐటి పాముల పుష్ప,ఎక్కల దేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్, బొడిగెసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి కులానికి ఆణిముత్యం బొడ్డుపల్లి సైదులు

● యాదాద్రి భువనగిరి జిల్లా శాలివాహన కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 29:** తెలంగాణ యోగ టీచర్ కో ఆర్డినేషన్ కమిటీ (టి వై టి సి సి) నుండి రామన్నపేట మండలం పరిధికి చెందిన రామన్నపేట కుమ్మరి సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు కి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఘన సన్మానం. యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మా శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన బొడ్డుపల్లి సైదులుకు తెలంగాణ యోగ టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున్నందుకు అతని అభినందిస్తూ... ఇంకా మరెన్నో అవార్డులు తీసుకోవాలి అని తన భుజం తట్టి ప్రోత్సహించారు. తదనంతరం బొడ్డుపల్లి సైదులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ జిల్లా కార్యవర్గం గుమ్మడిల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు డిసిఎం, బలరాం, తాడూరి సత్యనారాయణ, చిలువేరు తిరుమలేష్, చిట్టిమల్ల రవికుమార్ సన్మానించారు.

## చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 29:** లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బానోత్ వీరన్న మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకొని విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి ఎదిగాలని అన్నారు. మంగళవారం క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ చాపల రంజిత్ రెడ్డి,అన్నపూర్ణ రెడ్డి దంపతుల పెండ్లి రోజు సందర్భంగా తాట్య తండా ప్రైమరీ స్కూల్లో పిల్లలకు షూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.చాపల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో కూడిన విద్య ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు.జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్. నాగవాణి మాట్లాడుతూ మనం బాల్యం నుంచే మంచి విషయాలను నేర్చుకోవడం ద్వారా ఉత్తమ ప్రతిభను కనబరిచే అవకాశాలు ఉన్నాయని అన్నారు.డాక్టర్ రంజిత్ రెడ్డి,డాక్టర్ అన్నపూర్ణ రెడ్డి దంపతుల చేతుల మీదుగా పిల్లలకు బిట్లను అందజేశారు. పాఠశాల హెచ్ఎం ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పరకాల రవీందర్ రెడ్డి, ట్రెజరర్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, లైలన్సు క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ అనుమాల వెంకటేశ్వర్లు, లయన్ మాలె కాలినాథ్, గ్రామ మాజీ సర్పంచ్ రమేష్,స్కూల్ హెచ్ఎం మంజుల, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు




**తొలి అక్షరం/పాపన్నపేట, జూలై 29:** రైతులతో పాటు అన్ని వర్గాల వారికి వివిధ రకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాపన్నపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ జాదవ్ కిషన్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే కలిగే లాభాలపై వివరించారు. .. అదే విధంగా మహిళ సంఘాలకు 20లక్షల రుణాలు అందజేసినట్లు వెల్లడించారు. బంగారు ఆభరణాలపై ఇతర బ్యాంకుల కన్నా తక్కవ వడ్డీకే ఋణం అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ బ్యాంకులో రైతులకు అన్ని రకాల లోన్లతో పాటు విద్యార్థులకు స్వదేశీ,విదేశీ విద్య,వాహన ఋణాలు, అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తమ బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాపురెడ్డి, సాయినాథ్ రావు, బ్యాంకు సిబ్బంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఉచితంగా శానిటరీ ప్యాడ్లు పంపిణీ





**తొలి అక్షరం/పాపన్నపేట,జులై 29:** పేద విద్యార్థులకు చేయూతను అందించే ఉద్దేశంతోనే కేజీబీవీ బాలికలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామని,జీవన్ ఆధార్ సొసైటీ డాక్టర్ నిహారిక ఫౌండేషన్ ప్రతినిధులు,జేఏసీ ఫౌండర్ నిరుపమా,సక్కుబాయ్ అన్నారు.మంగళవారం పాపన్నపేట కేజీబీవీ లోని 71 మంది విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఆగస్టు,సెప్టెంబర్ అక్టోబర్, నవంబర్ నెలకు సరిపడ శానిటరీ ప్యాడ్స్ ను అందించామన్నారు.అనంతరం సెక్రెటరీ సక్రుబాయ్ విద్యార్థులకు తమ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. మెదక్ జిల్లాలో పాపన్నపేట.కొల్చారం.టేక్మాల్. చిన్న శంకరంపేట.కేజీ బీవీలలోని విద్యార్థులకు సరిపడా ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామన్నారు.కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జావెలిన్ త్రో విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఆర్‌డిఎఫ్ విద్యార్థి

● ఆర్డిఎఫ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చేరాలు, పిఈ టి జే నాగేశ్వర్




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్లవాడ గ్రామంలో ఆర్,డి,ఎఫ్ రెడ్లవాడ హై స్కూల్ లో చదువుతున్న భూక్య అశోక్10వ, తరగతి, జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో అండర్ 18 జావెలిన్ త్రో 34.76 మీటర్లు విసిరి, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.షాట్ పట్ లో కూడా మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు మరియు బి .వివేక్ అండర్ 8 విభాగంలో 60 మీటర్ల రన్నింగ్ లో రెండవ స్థానం,స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో రెండవ స్థానం,మరియు మనోజ్ అండర్ 14 విభాగం లో 60 మీటర్ల రన్నింగ్ లో రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .చేరాలు, ఇన్చార్జి కె.రవి, బి.రాజు, మరియు పిఈ టి జె. నాగేశ్వర్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు మరియు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

## అప్పలరావుపేట్ చెరువును పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సతీష్ శారద



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోఅత్యధిక వర్షపాతం వలన లోతట్టు ప్రాంతాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.నెక్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సతీష్ శారద, హై స్కూల్లో మధ్యాహ్న భోజనం మెనూ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ .అందుకు కారణమైన ఇన్చార్జి బాధితులు కరెక్టుగా వర్తించలేదని, వారిపై చర్యలు తీసుకోవాలి.8, 9, 10 వ తరగతి విద్యార్థులచే ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయు లకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల, టీచర్ల హాజరు పరిశీలించారు.విద్యార్థుల హెల్త్ గురించి అడిగి తెలుసుకున్నారు. హెల్త్ కార్డ్స్ వచ్చాయా లేదా అనే అంశాన్ని జిల్లా వైద్య అధికారితో మాట్లాడి విద్యార్థులఆరోగ్యం ,పరిశుభ్రత,నాణ్యమైన పౌష్టిక ఆహారం,విద్య అందించుటకు, ప్రధానోపాధ్యాయులు టీచర్లు నిబద్ధత అందించాలని ఆదేశించారు.

## కేజీబీవీ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో రాధిక





**తొలి అక్షరం/నర్సింహులపేట, జూలై 29:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ( కేజీబీవీ ) స్కూల్ ను స్థానిక ఎంపీడీవో రాధిక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తు న్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థినిలు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుంటూ స్నేహపూర్వకంగా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, సిబ్బంది వంట నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## వలిగొండలో సీపీఐ 4వ మహాసభలు






**తొలిఅక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 29:** వలిగొండలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగవ మహాసభలు ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణతో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిపిఐ శాసనసభ పక్ష నేత రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ నాయకుడు పల్ల వెంకటరెడ్డి. గారు పాలుగోని ఈ కార్యక్రమంలో విద్య వైద్యం ఉపాధి ఈ ప్రభుత్వం హామీలు ఇచ్చిన గ్యారెంటీ ల పైన ఈ కార్యక్రమంలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని వారూ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో నాయకులు బోడ సుదర్శన్ గోదా శ్రీరాములు కళ్ళురి రాజయ్య అశోక్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బీఈడీ అభ్యర్థుల మహా పాదయాత్రను విజయవంతం చేద్దాం

**- యాదాద్రి జిల్లా అధ్యక్షులు తలారి గణేష్**

**తొలి అక్షరం/రామన్నపేట జులై 29:** 'స్కూల్ అసిస్టెంట్ పోస్టుల డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటాలో బీఈడీ అభ్యర్థులకు కేవలం 30 శాతం ఇస్తూ ఎస్జీటీలకు 70 శాంతం ప్రమోషన్స్ ఇవ్వడాన్ని నిరసిస్తూ.. తమకు కనీసం 80 శాంతం తగ్గకుండా కొటా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం మహా పాదయాత్ర నిర్వహించ తలపెట్టింది.ఈ మహా పాదయాత్ర ఆదివారం ఆగస్టు 3 నుంచి గురువారం 7 వరకు ఉంటుంది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుంచి హైదరాబాద్ లోని ఎస్సీఆర్టీ(ఎస్సీ ఆర్ టి -విద్యా కమిషన్) వరకు పాదయాత్ర కొనసాగుతుంది. రాష్ట్రంలోని అభ్యర్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయడంలో భాగస్వామ్యమవ్వాలి.నవంబర్, డిసెంబర్ నెలల్లో 10,000 పోస్టుల నోటిఫికేషన్ వస్తుందని అంటున్నారు. మన పోస్టుల కోసం మనం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. కావున అధిక సంఖ్యలో పాల్గొనాలి. ఇది అందరి సమస్యా పరిష్కారం కోసమని గ్రహించగలరు.



## కొమ్ములవంచ గ్రామంలో తైక్వాండో నేషనల్ మీట్‌లో గోల్డ్ మేడల్సాధించారు

**- పథకాలు కనీష్క్ తేజ్, తనిష్క్ తేజ్!**



**తొలి అక్షరం/నర్సింహులపేట జూలై 29:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన పసునూరి యాకయ్య కుమారులు ( కవలలు)ఈ నెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు విజయవాడలో చిన్నపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం లో జరిగిన తైక్వాండో 10వ ఓపెన్ జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి మహబూబాబాద్‌లోని లయన్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు క్యాడేట్ మేల్ అండర్ 35 కేజెస్‌లో పసునూరి కనిష్క్ తేజ్, అండర్ 32 కేజెస్‌లో పసునూరి తనిష్క్ తేజ్ ( ట్విన్స్ బ్రదర్స్) పాల్గొని గోల్డ్ మేడల్ పథకాలు సాధించారు.పథకాలు సాధించిన క్రీడాకారులకు కోచ్ లావుడ్య రాంబాబు అభినందించారు.

## మునిపంపుల హైస్కూల్‌కు ఐరన్ గ్యాస్ స్టవ్ ప్రదానం



**తొలి అక్షరం/రామన్నపేట జులై 29:** రామన్నపేటలోని మునిపంపుల ఉన్నత పాఠశాలకు మంగళ వారం సేవాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యం లో సంస్థ పోషకులు మన్నె పద్మారెడ్డి 2 - బర్నర్ ఐరన్ గ్యాస్ స్టవ్ ప్రదానం చేయడం జరిగింది. పాఠశాల ప్రదానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ పద్మారెడ్డి వంటి దాతలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ వంట చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులు గమనించి కోరగానే గ్యాస్ పొయ్యి అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మన్నె పద్మారెడ్డి ని పాఠశాల తరపున సన్మానించడం జరిగింది. సంస్థ సభ్యులు మాజీ సర్పంచ్ కట్టా యాదయ్య, మిర్యాల శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 31న స్పాట్ అడ్మిషన్లు

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 29:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహబూబాబాద్( బాలికల) నందు 2025-26 విద్యాసంవత్సరానికి ఎంపీసీ,బైపిసి మొదటి సం.నికి ఖాళీ సీట్ల భర్తీకి జూలై 31న స్పాట్‌అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జాక్విలిన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కుల, జనన,ఆదాయ ధృవీకరణ, ఎస్ ఎస్ సి మార్క్స్ మెమో ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆధార్ జిరాక్స్ కాపీలు,పాస్పోర్టు సైజ్ ఫోటోలు తీసుకురావాలని పరిశీలన పూర్తయ్యాక అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటిస్తామని, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు


**- ఆగస్టు 13 వరకు అవకాశం**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 29:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభమైన షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కమల మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ... డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరికలకు అవగాహన ఉంటుందని తెలిపారు. ఇంటర్, ఐటిఐ, ఓపెన్ ఇంటర్ ఉత్తీర్ణులు అయినవారు ఓపెన్ డిగ్రీలో చేరవచ్చు అన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. పూర్తి వివరాలకు షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించగలరని వారు సూచించారు.




## నాగుల పంచమి సందర్భంగా శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**● ఆలయ పూజారి బిక్షమాచార్యులు**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పెద్ద కొర్పోల్ గ్రామంలో నాగుల పంచమి పండుగను పురస్కరించుకొని, గ్రామంలో గల శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఆవు,పాలు పంచామృతాలు మరియు పండ్లతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఆలయ వాళ్లే పూజారి బిక్షమాచార్యులు తీర్థ ప్రసాదాలు అందించినారు. ఆలయ ధర్మకర్త రామానుజన్ మంజుల- జగదీశ్వర్ స్వామి కుటుంబ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు. స్వయానా శ్రీ నాగేంద్ర స్వామి యొక్క అనుగ్రహ, కటాక్షం పొందడానికి నిత్యం భక్తులతో రద్దీగా ఉండే నాగేంద్ర స్వామి దేవాలయాన్ని, నిత్య పూజలను నిర్వహిస్తున్న పూజారి భిక్షమాచార్యులు , ప్రభుత్వం ఎంతో కొంత ఆసరాగా తీసుకుని దేవాదాయ శాఖ నుండి కొన్ని నిధులు మంజూరు చేయాల్సిందిగా, పెద్దకోర్పోల్ గ్రామ భక్తులు చిన్న కొర్పోల్ గ్రామ భక్తులు ప్రస్తుత ప్రజా పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పత్రికా ముఖంగా కోరనైనది.

## జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారిచే మామిడి మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 29:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి వనమహోత్సవం ను పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్మాణ అధికారి డాక్టర్ జి. సంపత్ రావు వారిచే పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ కార్యాలయంలో నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామం వాస్తవ్యులు గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత మన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య బంగనపల్లి మామిడి తియ్యటి పండ్ల మొక్కను కొన్ని పూల మొక్కలను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్య నిర్వహణ అధికారి డాక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ మానవాళి పశుపక్షాదులకు చెట్లే మూలాధారం అన్నారు. సమ్మయ్య వృత్తి 35 సంవత్సరం ల నుండి వెటర్నరీ వాలంటరీ వర్కర్‌గా జిల్లా పశుగుణాభివృద్ధి సంస్థలో టెక్నికల్ వర్కర్ గోపాలమిత్ర గా రైతులకు అందుబాటులో ఉండడం నాటు పశువుల నుండి మేలు జాతి దూడలను ఏర్పాటు చేయడం తన కుటుంబం పోషించడం ఒక ఎత్తయితే. ప్రవృత్తి 25 సంవత్సరల నుండి కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతూ మొక్కలను నాటి సంరక్షించి చెట్లను పెంచడం మన్ననలు పొంది అవార్డులు రావడం మహా అద్భుతం. ఇతని సేవ భవిష్యత్తు తరాలకు గొప్ప వరం అని డాక్టర్ సంపత్ రావు సమ్మయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ కే. గౌతమి వెటర్నరీ అసిస్టెంట్ వి. శ్రీనాథ్ ఆఫీస్ సబ్ ఆర్డినేట్ బి. రాజు డి. సాంబమూర్తి తదితరు పాల్గొన్నారు.

## అనాధలకు అన్నదానం చేసే మహాభాగ్యం కొందరికే దక్కుతుంది

**● వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించిన సత్యం దంపతులు**





**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 29:** అన్నదానాన్ని మించినది మరోటి లేదని,అనాధలకు అన్నదానం చేసే మహాభాగ్యం కొందరికే దక్కుతుందని అన్నారు సూరమోని అనూష సత్యం (సత్య ఆర్ట్స్)దంపతులు...తమ తండ్రి సూరమోని రంగయ్య గారి వర్ధంతి సందర్బంగా మంగళవారం పట్టణంలోని వృద్ధాశ్రమంలో కుమారుడు హరిహారన్ లతో కలసి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా వృద్ధులకు దుస్తులు,అన్నదానం చేశారు.ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ,,, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని,వృద్ధాశ్రమంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అందరికి రాదని,ఇలాంటి అదృష్టం మాకు రావడం,అందులోను శ్రావణమాసంలో ఈరోజు శుభదినంగా భవిస్తున్నామన్నారు.గత నాలుగు సంవత్సరాలనుండి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు సూరమోని అనూష,సత్యం ముదిరాజ్(సత్య ఆర్ట్స్)దంపతులు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

**● ఆత్మ కమిటీ చైర్మన్... నల్లు సుధాకర్ రెడ్డి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 29:** యూరియా బ్లాక్ మార్కెట్లకు తరలకుండా చర్యలు తీసుకొని ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి సూచించారు.మానుకోట ఇన్చార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాస్ రావుని వారి కార్యాలయంలో మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. వ్యాపారస్తులు యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా తనిఖీలు నిర్వహించి, షాపులలో నిలువ యూరియా ను పట్టికలలో చూపించాలని, బ్లాక్ మార్కెట్ కు తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి రైతుకు యూరియా అందే విధంగా సక్రమమైన పద్ధతిలో చర్యలు చేపట్టాలని సూచించారు.

## డీట్(డిఈఈటి)గురించి అవగాహన, రిజిస్ట్రేషన్ నమోదు


**● రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు**





**తొలి అక్షరం/రామన్నపేట జూలై 29:** కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి తీసుకువచ్చిన ఆర్ఏఎంపి ( రైసింగ్ అక్సలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్) ప్రాజెక్ట్ గురించి రామన్నపేట పంచాయతీ కార్యదర్శులకు మండల ఎంపిడిఓ రాములు అధ్యక్షతన అవగాహన సదస్సును జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్త పరిశ్రమలకు, ఉన్న అవకాశాలను ,ప్రభుత్వ పథకాలను ,తెలుసుకుని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒకరు మహిళలు నిరుద్యోగులు పారిశ్రామికవేత్తలుగా తయారు అవ్వాలని ఈ సందర్భంగా సూచించారు .అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన డి ఈఈ టి పోర్టల్ గురించి వివరిస్తూ గ్రామాలలో ఉన్న నిరుద్యోగులు ప్రతి ఒక్కరు డిఈ ఈ టి లో నమోదు చేసుకొని తద్వారా ఉద్యోగ అవకాశాలను పొందుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసి పోస్టర్ ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో ఎంపీఓ ,మండల అధికారులు , రామన్నపేట పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కె.జి.బి.వి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను ఆకస్మిక తనిఖీ



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 29:** మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని కె.జి.బి.వి, మండల పరిషత్, ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె.జి.బి.వి లోని విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి తగిన శ్రద్ధతో చదువు నేర్పించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా పాటవాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్ ను షెడ్యుల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల యొక్క పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు.వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో వంట వండిపెట్టాలని, కుళ్ళిన పదార్థాలు ఉంటె అట్టి వాటిని తీసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.అనంతరం ఇందిరానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను, అంగన్ వాడీ సెంటర్ ను తనిఖీ చేసి విద్యార్థుల బోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులకు వేడి వేడి గా రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలు, వసతుల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సంఖ్య, వసతులు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. డా. రవీందర్ రెడ్డి, కె.జి.బి.వి ప్రిన్సిపాల్, అంగన్ వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ హాస్టల్- సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణ కై నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగే ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర విజయవంతం చేయాలి

**● ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్**

**తొలి అక్షరం/మిర్యాలగూడ, జులై 29:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర పోస్టర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తారీఖు నుండి ఆగస్టు ఆరో తారీకు వరకు జరిగే ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ సంక్షేమ హాస్టల్లో సంరక్షణకై సంఘర్షణ సైకిల్ యాత్ర విజయవంతం చేయాలని కోరారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు సంక్షేమరంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని వాగ్దానం ఇచ్చి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు నిద్రపోయిన ప్రభుత్వాన్ని లేపడానికి జిల్లా వ్యాప్తంగా ఈ యాత్ర జరుగుతుందన్నారు ఈ యాత్ర నల్లగొండలో ప్రారంభమై ఆరో తారీఖు నాడు మిర్యాలగూడలో ముగింపు సభ ఏర్పాటు చేస్తుందన్నారు జిల్లావ్యాప్తంగా విద్యారంగ లో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరుబాటను తాగిస్తుందన్నారు జిల్లాలో ఉన్న సొంత భవనాలు లేని సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కస్తూర్బా గాంధీ పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగే సైకిల్ యాత్ర 33 మండలాలు ఆరు నియోజకవర్గాలు యాత్ర కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కార్యదర్శి కుర్ర సైనా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్ డివిజన్ నాయకులు అజయ్ తరుణ్ కల్యాణ్ కవిత ప్రసన్న నాగపుష్ప తదితరులు పాల్గొన్నారు



# ఆలేరు పట్టణంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

● పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం రోజు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి స్వాగతం పలికిన ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ముదిగొండ శ్రీకాంత్, యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయుసి కార్యనిర్వాహక అధ్యక్షులు అలేటి అనిల్,మన్నె సంతోష్, దూడల రాజశేఖర్, మొదలగువారు పాల్గొన్నారు.

# ఓసి క్లబ్‌ను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి

● ఆగస్టు 4న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

● సిపిఐ శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శుల సమావేశంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పిలుపు




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 29:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణంలోని శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శుల సమావేశం నాగిలి యాకమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఓసి క్లబ్ ను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా జులై 31 నుండి మూడు రోజులపాటు రిలే దీక్షలు చేస్తున్నట్టు అన్నారు. ఆగస్టు 4 న కలెక్టరేట్ ముట్టడి ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 50 కోట్లు విలువచేసే పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ క్లబ్ ను గత బిఆర్ఎస్ హయాంలో అక్రమంగా కబ్జా చేయాలని కొంతమంది ప్రజాప్రతినిధులు చూశారన్నారు. 2014 లో కౌన్సిలర్లుగా గెలిచి వాటికి సంబంధించిన వివరాలు అన్నింటిని బయటికి తీసి కబ్జా కాకుండా నాటి నుండి నేటి వరకు మున్సిపాలిటీ సమావేశంలో, ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున ఉద్యమించామన్నారు. కరపత్రం ద్వారా పట్టణ ప్రజలందరినీ అది ముమ్మాటికి ప్రభుత్వ క్లబ్ అని తెలిసే విధంగా ఉద్యమాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ క్లబ్ ను ఎవరు కబ్జా చేయకుండా ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ ఎమ్మెల్యే, కలెక్టర్ ఎంపీ, మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. మూడు రోజుల పాటు దీక్షలు ఆగస్టు 4న చలో కలెక్టరేట్ ముట్టడిని వందలాదిగా సిపిఐ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న ,మామిండ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్ ,నర్రా శ్రావణ్, నాగెల్లి యాకమ్మ, ఆబోతు అశోక్ ,జలగం ప్రవీణ్ వంకా యలపాటి చిరంజీవి,మందశంకర్ ,ఎర్రోజు పద్మ ,ఆలేటి మహేష్, నాంచారి దాసు, అల్లి వేణుగోపాల్ రెడ్డి, చిలువేరు వికాస్, తోట రమేష్, మెతుకు కుమార్ గార రవిచంద్రబోస్, ఐలయ్య, బోల్ల భద్రయ్య, పద్మ, బొమ్మెనలాలు, తండా శ్రీనాథ్,బల్లెం శ్రీకాంత్, నటరాజ్, ఎండి రఫీ, ఎండి షంషీర్, వీరేందర్, నునావత్ బాలు, డి రమేష్, ఉప్పలయ్య, కూరాకుల పాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో మాక్ పార్లమెంటు

● విద్యార్థులే పార్లమెంటు సభ్యులుగా పాత్ర ● ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ ● విద్యార్థులను, సోషల్ టీచర్ యాసిన్‌ను అభినందించిన ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 29:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మంగళ వారం రోజున,కేంద్రీయ,విద్యాలయంలో విద్యార్థులచే మాక్ పార్లమెంటు,సభను, నిర్వహించారు. విద్యార్థులే,పార్లమెంటు సభ్యులు గా వ్యవహరించి పాలక, ప్రతిపక్షాల పాత్రను పోషించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల విద్యార్థులు సాత్విక, సంజూత,తేజస్,అభినవ్,తౌసిఫ్,రిచిస్,నమన్ ,జాహ్నవి,లు, దేశంలోని, సమస్యలను లేవనెత్తారు.విద్యా సమస్యలను, స్పోర్ట్స్, వ్యవసాయం, దేశ రక్షణ, ఆరోగ్యం, మహిళా సాధికారత, ఆరోగ్యం,వంటి తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కి తెచ్చారు.తదుపరి,స్పీకర్,వ్యవహరించిన అక్షిత్ పాలక పక్షం వారికి , వారికి సంబంధించిన మంత్రులకు,మాట్లాడవలసిందిగా స్పీకర్ కోరారు. పాలక పక్షం,సభ్యులు,సమర్థవంతంగా సమాధానం ఇస్తూ,అందరిని ఆశ్చర్యపరిచారు. ప్రధాన మంత్రి గా భవ్యశ్రీ, కేంద్ర ఆర్థిక మంత్రిగా సాత్విక్, మహిళా సాధికారిక మంత్రిగా వర్షిత, వ్యవసాయ శాఖ మంత్రిగా విరించి మౌర్య హోమ్ మంత్రిగా ప్రణీత, విద్యాశాఖ మంత్రిగా అన్వేష్ పాత్రను పోషించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, చదువుతోపాటు, పలు సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు. భారత పార్లమెంటు వ్యవస్థను చక్కగా వివరించిన విద్యార్థులను, సోషల్ స్టడీస్ టిచర్ యాసిన్ ను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# దివ్య బాల పాఠశాలలో ఎన్నికలు

● ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

● స్కూల్ ఫౌండర్ , చైర్మన్ రేవరెండు ఫాదర్ రాజులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో దివ్య బాల స్కూల్లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్కూల్ ఫౌండర్ చైర్మన్ రేవరేండు ఫాదర్ రాజులు , స్కూల్ కరస్పాండెంట్ చిన్నప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి అని తెలిపారు.వారు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు చాల విలువైనది అని తెలిపారు.విద్యార్థులు రాజకీయంగా ఎదగాలి అని పిలుపు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చెయ్యాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడు కూనూరు దుర్గాప్రసాద్ కుటుంబనికి ఆర్థిక సహాయం

● అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వై యస్ ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం కాటేపల్లి గ్రామం కూనూరు అమరెందర్ కుమారుడు కూనూరు దుర్గాప్రసాద్ ఇటీవల మరణించడంతో మంగళవారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 /- రూ.,లు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వై యస్ ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పడమటి రాంరెడ్డి, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల్ల నరసింహ, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,మరియు పచ్చిమట్ల మహేష్ కుమార్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల మాధవి బాబు , ఎమ్మె కృష్ణ, పచ్చిమట్ల రాజు గౌడ్, గంధమల్ల శ్రీను,వల్లలా వెంకటేశ్, నాగరాజు,ఇమ్మడి నవీన్ నాయకులు మరియు కుంటుబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేపిచ్ఆర్ పుట్టినరోజు వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంపల్లెర్ల గ్రామంలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి కొప్పుల హరిదీప్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.లోడి రాజు, నాగయ్య,యాట వెంకటేష్, వెంకట్ రెడ్డి, లోడి రాజు, మంగ శ్రీను, సురేందర్, నర్సిరెడ్డి,ముత్తయ్య, స్వామి,లేనిన్,శ్రీశైలం, యాట ప్రవీణ్, నవీన్ రెడ్డి, సత్తిరెడ్డి,యాట మల్లికార్జున్, దండు నవీన్,ఉదేశ్,శశి,హరికృష్ణ, మత్యగిరి, మహేష్,రాఖీ, ముజీబ్,భాను, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎస్.సి. హెల్త్ కేర్ కార్యాలయంలో ఉద్యోగావకాశాలు

● ఎంప్లాయ్మెంట్ అధికారి తుల రవి

**తొలి అక్షరం/ములుగు ,జూలై 29:** ములుగు జిల్లాలోని సి.ఎస్.సి. హెల్త్ కేర్ కార్యాలయంలో ఉద్యోగావసరాలు ఉన్నట్టు జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి తుల రవి తెలియజేశారు. ఈ క్రమంలో, దిగువ పేర్కొన్న కంపెనీలో ఉద్యోగావకాశాలు ఉన్నందున, అవసరమైన విద్యార్హతలు, నెలసరి జీతభత్యాలు, ఉద్యోగం చేసే ప్రదేశానికి సంబంధించిన వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి:క్ర.సం. కంపెనీ పేరు ఖాలీల వివరాలు ఖాలీలు అర్హతలు జెండర్ వయోపరిమితి నెలసరి జీతభత్యం ఉద్యోగ స్థలం1 ఫ్లెబోటమిస్ట్ నర్సులు పారామెడికల్ సిబ్బంది50 1. (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) 2. (డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) 3. (మీూ) 4. (మల్టీపర్పస్ హెల్త్ వర్కర్) 5. (జనరల్ నర్సింగ్ , మిడ్‌వైఫరీ) 6. నర్సింగ్ పురుషులు / మహిళలు ేదు రూ. 12,500/- నుంచి రూ. 20,000/- వరకూ ములుగు జిల్లాఅవసరమైన పత్రాలు: ఆధార్ కార్డ్, విద్యార్హత ధృవపత్రాలు.పై వివరాల ప్రకారం, ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువకులు మరియు యువతులకు ఈ కంపెనీల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించబడుతున్నాయని తెలియజేస్తున్నారు. కావున, అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో 02.08.2025 ఉదయం 11 గంటలకు ములుగు సంక్షేమ భవనంలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి తుల రవి కోరారు

# జయంతి వేడుకల్లో పాల్గొన్న దొంతర బోయిన దైవజనం ముదిరాజ్




**తొలి అక్షరం/రామన్నపేట జులై 29:** డా. సి. నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా కవి సమ్మేళనం లో తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి నామోజు బాలాచారి చే మెమెంటో అందుకుంటున్న దొంతరబోయిన దైవాధీనం ముదిరాజ్. గ్రామ ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు

# రైతు బజార్లో వాహన దారులతో ఇబ్బందులు ఎదురుకుంటున్న కొనుగోలుదారులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రైతు బజార్లో కూర గాయలు కొనుగోలు చేయడానికి ప్రజలు వెళు తుంటారు.అక్కడ ఆటోలు వాహనాలు డీసీఎంలు ఇతర ద్విచక్ర వాహనాలు పెట్టి వెళ్లిపోవడంతో కొనుగోలుదారులకు తీవ్రంగా ఇబ్బంది అవుతుంది. కావున రైతు బజార్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులు.. రైతు బజార్లో వాహనాలు నిలపకుండ చూడగలరని మనవి...అంటున్న రైతు బజారుకు వచ్చే కోనుగోలుదారులు,పట్టణవాసులు.ది

# వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం సమావేశం

- అధ్యక్షత వహించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై29:** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశం రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో రాష్ట ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సహా ఇంచార్జ్ విశ్వనాథన్, వరంగల్ ఎమ్మెల్యే నాయినీ రాజేందర్, మాజీ మేయర్ స్వర్ణ, వీరితో పాటు పీసీసీ జనరల్ సెక్రటరీలు పల్లె శ్రీనివాస్ గౌడ్ ,ధర్మరావు ,చిట్ల సత్యనారాయణ ,దుద్దిల శ్రీనివాస్ పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగింది.

# కంటి చికిత్స చేయించుకున్న కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు బత్తుల లక్ష్మయ్యకి పరామర్శ

- కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య కంటి చికిత్స చేసుకున్న సందర్భంలో వారిని చౌటుప్పల్ పట్టణంలో వారి నివాస గృహంలో మంగళవారం రోజు పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు,మాజీ అధ్యక్షులు మాటూరు బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, అంతటి అశోక్, బత్తిని బిక్షం, వృత్తి సంఘాల నాయకులు బండారు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి బయలుదేరిన ఆలేరు సిపిఎం నాయకులు ఎం ఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, వడ్డేమాను బాలరాజు, తాళ్లపల్లి గణేష్, బొప్పిడి యాదగిరి, గనగాని మల్లేశం, చెక్క పరశురాములు, చెన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్, బర్ల సిద్ధులు, గనగాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై29:** తెలంగాణ భవన్లో జరిగిన ప్రెస్ మీట్లో మాజీ మంత్రులు, తాజా మాజీ బిసి ప్రజా ప్రతినిధులతో పాటు హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్.

# పౌరసరఫరాల మంత్రికి వినతిపత్రం అందచేసిన ఆలేరు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ గౌరవ వేతనం కొరకై ఈ రోజు పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్యకి వినతి పత్రం అందజేసిన ఆలేరు మండలం రేషన్ డిలేర్స్ అసోసియేషన్.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి రేషన్ డీలర్ల కోరికను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు.

# పారుపల్లిలో కేహెచ్ఆర్ పుట్టినరోజు వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పేదల పెన్నిధి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదినం సందర్భంగా పారుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు సంబరాలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో మంచినీటి బోర్ల ప్రారంభోత్సవం

**తొలి అక్షరం/గంగాధర, జులై 29 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో గంగాధర మండలం మంగపేట,గోపాల్ రావు పల్లి గ్రామంలో ఈరోజు తాగునీటి అవసరాల కోసం మంచినీటి బోర్ ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్,మండల ఉపాధ్యక్షులు గుండెల్లి మల్లేశం,జిల్లా బిజెపి నాయకులు పెంచాల రాములు,మాజీ ఉపసర్పంచ్ కార్తీక్,బైరి ప్రభాకర్ రెడ్డి, సుధాకర్,బీజేవైఎం నాయకులు సుంకరి అనిల్, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి

- క్షేత్రస్థాయిలో వైద్య క్యాంపులు నిర్వహించాలి
- నిత్యం ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి
- సరిపడా మందుల నిల్వలు ఉండాలి
- బయ్యారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- జిల్లా ప్రధాన ఆస్పత్రిలో వైద్య సేవలను పరిశీలించి రోగులతో స్వయంగా మాట్లాడిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి... డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 29:** తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ( ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్బంగా,మంగళవారం ప్రత్యేక అధికారి బయ్యారం పి.హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.ఈ



సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారన్నారు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు. స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి.. పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు.



మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు, గ్రామాలలో రెగ్యులర్గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు దోమల వ్యాప్తిని నివారించేందుకు , మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ,గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులపై ప్రత్యేక కార్యచరణతో అధికారులు పనిచేస్తున్నారని వర్షాకాలం అనంతరం వచ్చే వ్యాదులపై కూడా అధికారులు ద్రుష్టి పెట్టి పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుందాం...
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
- పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మోడీ ప్రభుత్వం..
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి..

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 29:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో అధ్యక్షులు హరి భూషణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మల్చలం మురళి, ఇసునాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, బోయ కుర్మయ్య, శ్రీనివాస్ చారి, సుధాకర్ అప్ప తదితరులు పాల్గొని,నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ అన్ని పార్టీల కన్న భిన్నమైనదని, ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు. 11 కోట్ల సభ్యత్వం కలిగిన పార్టీ లో షాద్ నగర్ పట్టణం లో



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతీ ఒక్కరూ గర్వ పడాల్సిన అంశం అని అన్నారు. మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ లక్ష్యం తో పనిచేస్తూ ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ అనేక సమస్యలకు పరిష్కారం చేసి చూపించారు అని అన్నారు. ఆటవికముగా ఉన్న త్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ముస్లిం మహిళలకు అండగా నిలిచారని, అదేవిదంగా కోట్లది ప్రజల ఆకాంక్ష అయోధ్యలో రామ మందిర నిర్మాణం ,NRC లాంటి చెట్టం చేసి దేశ భద్రతకు ఉన్న ముప్పును కాపాడారని అన్నారు.ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుక వెళ్ళాలని అన్నారు . అదేవిదంగా పదేళ్లుగా రాష్ట్రం లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలని పూర్తిగా మోసం చేసిందని, ఇటీవల అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలను మోసం చేసిందని, ఆ రెండు పార్టీలను ప్రజలు



నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అన్నారు.సంస్థా గతముగా బీజేపీ ని భలోపేతం చేసుకుంటూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికలకు తాయారు కావాలని అన్నారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం మోడీ గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ మోసలని ప్రజల ముందు ఎండగట్టాలని అన్నారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, అంకిత భావంతో ముందుకు సాగాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయమే లక్ష్యం గా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన సభ్యులు గజ్జల ప్రవీణ్, జే నర్సింహా, గట్టొజు విజయ్,రమేష్ రామకృష్ణ,అనిల్ గౌడ్, అనిత మరియు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# షాద్ నగర్ శ్రీనగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో మహిళలు పాలు పోసి నాగులకు ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 29:** నాగుల పంచమి పురస్కరించుకొని షాద్ నగర్ శ్రీనగర్ కాలనీ హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని నాగుల విగ్రహాలకు పాలు పోసి పూజలు చేశారు. మొదటగా దేవాలయ అర్చకులు రాధాకృష్ణ రావు హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగులకు పాలు పోసి, పూలతో అలంకరించి పూర్ణ ఆరాధనలు చేశారు.మమ్ము చల్లగా చూసి మా కోర్కెలు తీర్చమ్మ అంటూ భక్తులు నామస్మరణతో వేడుకుంటూ తమ అభీష్టాలను మనసులో ఉంచుకొని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు స్థానిక మాజీ కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్ ముందస్తు ఏర్పాట్లను భక్తులతో కలిసి సమర్థవంతంగా నిర్వహించారు. వారికి భక్తులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్లో మోసం

- సూపర్వైజర్కి చెప్పిన పట్టించుకోని వైనం
- చరవాణిలో బంక్ ఇంఛార్జిని సంప్రదించిన స్పందన కరువు అంటున్న వినియోగదారుడు
- ఇలా ఎంతమందిని మోసగిస్తున్నరో ఎంఎం పెట్రోల్ బంక్ సిబ్బంది
- పెట్రోల్ బంక్ పై తునికలు కొలతల శాఖ పర్యవేక్షణ లోపంతో ఈ అవకతవకలు
- వినియోగదారుడు తుమ్మల సురేందర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఓ వినియోగదారుడు తన బైక్ లో ఎంఎం ఫిల్లింగ్ స్టేషన్ లో పెట్రోల్ ట్యాంక్ ఫుల్ చేయమని అడుగగా బంక్ సిబ్బంది సున్నా సెట్ చేసి ట్యాంక్ ఫుల్ చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా రూ.2000 (వేలు) ఫీడ్ చేసి ట్యాంక్ నింపేందుకు సిద్ధమయ్యాడు. పెట్రోల్ బంక్ మోసాలపై అవగాహన ఉన్న ఆ వినియోగదారుడు తుమ్మల సురేందర్ రెడ్డి జీరో నుండి కొట్టాలని అడగగా నిరాకరించిన సిబ్బంది. కంపెనీ నిబంధనల ప్రకారం జీరో సెట్ చేయకుండా రూ. 2000 ఫీడ్ చేసి కొట్టాలని కంపెనీ ఆదేశించిందని చెప్పిన సిబ్బంది.బంక్ ఇంఛార్జి ప్రణయ్ ని చరవాణిలో సంప్రదించిన స్పందించలేదని ఇలా నిత్యం ఎంతమంది వినియోగదారులను మోసగిస్తున్నారో అంటున్న వినియోగదారుడు సురేందర్ రెడ్డి. తునికలు కొలతల శాఖ పర్యవేక్షణ కొరవడంటంతో ఇలాంటి అవకతవకలకు పాల్పడుతున్న పెట్రోలు బంక్ సిబ్బంది.ఆత్మకూరు(ఎం)మండలంలోని పెట్రోలు బంకుల్లో తనిఖీలు నిర్వహించాలని కోరుతున్న వినియోగదారులు.



# జర్నలిస్టు కారు ధ్వంసం కేసులో నిందితులను గుర్తించండి

● తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, నరేశ్

● షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న షాద్ నగర్ జర్నలిస్టులు

● తప్పకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేసిన ఎసిపి లక్ష్మీనారాయణ




తొలి అక్షరం/షాద్ నగర్, జులై 29: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా (కేపీ) కారును అర్ధరాత్రి ధ్వంసం చేసిన కేసులో నిందితులను గుర్తించాలని మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. లక్ష్మీనారాయణను కోరారు. మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఎసిపిని కలుసుకొని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు కేపీ కారు ధ్వంసం ఘటనపై రోజురోజుకు ఆయా రాజకీయ పార్టీలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విచారణ త్వరగా సజావుగా చేపట్టి నిందితులను గుర్తించాలని ఎసిపి దృష్టికి తెచ్చారు. మీడియాపై పథకం ప్రకారం దాడులు నిర్వహించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకొని మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఏసిపిని కోరారు. ఈ సంఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని కొంతమంది కేసు పక్కదారి పడుతుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అసలు వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దాడి ఎవరు చేశారు ఎందుకు చేశారు చట్ట ప్రకారంగా ప్రజలకు వివరించి ఈ సంఘటనకు బాదులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు ఏసీపిని కోరారు. జర్నలిస్ట్ కేపీపై జరిగిన దాడిని కొన్ని రాజకీయ పార్టీలు కూడా తమకు అనువుగా మలుసుకొని రాజకీయం చేయాలని కొందరు చూస్తున్నారని వాస్తవాలు వెలుగు చూస్తే ఈ కేసు లో బాధితులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

**విచారణ జరుగుతుంది.. న్యాయం చేస్తాం- ఎసిపి లక్ష్మీనారాయణ**

జర్నలిస్ట్ కేపీ కేసు విచారణలో ఉందని సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది అన్ని సాక్షాధారాలు సేకరిస్తున్నారని తప్పకుండా నిందితులను గుర్తిస్తామని ఏసిపి లక్ష్మీనారాయణ మీడియా ప్రతినిధులకు స్పష్టం చేశారు. వినతి పత్రం స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసు విచారణలో ఉందని వాస్తవాలు తెలుసుకుంటున్నామని పూర్తి సాక్షాదారాలతో ఈ కేసును పరిశోధించి బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు మీడియాపై దాడులు జరగకుండా పోలీసులు రక్షణ కల్పిస్తారని ఇందులో ఎలాంటి సందేహం లేదని లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. పోలీసులు చేపడుతున్న విచారణకు అందరు సహకరించాల్సిన అవసరం ఉందని లక్ష్మీనారాయణ తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంజీవ్ కుమార్, లక్కాకుల రమేష్ కుమార్ మన్సూర్ అలీ ఖాన్ ,నరసింహ రెడ్డి, మహా టీవీ మోయిజ్, ప్రైమ్ నైన్ ఆంజనేయులు, బిఆర్కె న్యూస్ చందు, మోయిజ్, ఇక్బాల్, కాలేద, ఆర్ టి వి సాయినాథ్ రెడ్డి, రాజ్ న్యూస్ రాకేష్, జ్యోతి మహేష్, పోలీస్ నిఘా కృష్ణ, ఎస్ బి బాలు, రవి, మల్లేష్, దర్శనం శంకర్, మేఘా శ్రీహరి, గిరిబాబు, బూర్గుల రమేష్ ,జగన్, కలిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 29: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శ్రావణమాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ తల్లి కి జరిపే బోనాలు ఆగస్టు 03 వ తేదీన ప్రారంభం అయ్యి ఆగస్టు 21 వ తారీకు బుధవారం వరకు జరుగుతాయి.ముత్యాలమ్మ తల్లి అనగా శక్తి స్వరూపిణి, గ్రామదేవతగా భక్తుల హృదయాలలో ఆలయంగా నిలిచిన దేవత. తల్లి అనుగ్రహం కోరుతూ ప్రతి శ్రావణ మాసంలో, ముఖ్యంగా బోనాల పండుగ సందర్భంగా ఆమెకు ప్రత్యేక పూజలు, బోనాలు, పోతరాజుల కళలు అంకితమవుతుంటాయి.**తల్లి విశిష్టతలు.** శక్తి స్వరూపం ముత్యాలమ్మ తల్లి దుర్గాదేవి అవతారంగా పరిగణించబడుతుంది. ఆమె కోపం అపరాధులను శిక్షించేది, క్షమాభావం భక్తులను కాపాడేది.గ్రామాలలో వ్యాధులు రాకుండా ఉండేందుకు, ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రసాదించేందుకు తల్లిని పూజించేవారు.విజయం, సంక్షేమం, శాంతి, కుటుంబ సౌఖ్యం, వ్యాపార అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం తల్లి అనుగ్రహం కోరుతారు.బోనాల మహోత్సవం శ్రావణ మాసంలో బోనాలు తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించడం ఒక శతాబ్దాల సంప్రదాయం. ఇది తల్లి పట్ల కృతజ్ఞత భావాన్ని ప్రతిబింబిస్తుంది."తల్లి మన్నించగలదు, కానీ చూడనివ్వదు" అని సామెత.ముత్యాలమ్మ తల్లి అనునిత్యం భక్తుల పక్కన నిలబడి, వారిని దుష్టశక్తుల నుంచి కాపాడుతుందనే విశ్వాసం ప్రజలలో గాఢంగా ఉంటుంది.ఆమెకి ఓ బోనం సమర్పించడమంటే కేవలం పూజ కాదు అది మన గుండె నుండి వచ్చే కృతజ్ఞత, మన భయాలను తల్లి దయతో పోగొట్టాలని చేసే ఆధ్యాత్మిక ప్రయత్నం.ముత్యాలమ్మ తల్లి సాక్షాత్తు ప్రజల మనస్సాక్షి, గ్రామ సంస్కృతి రక్షకురాలు. ఆమెకు భక్తితో నమస్కరించిన వారు శక్తిని పొందుతారు, శాంతిని పొందుతారు.ఆమె దర్శనమే ఒక తేజస్సు ఆమె ఆశీస్సులే ఒక పరిపూర్ణ జీవితం.బొడ్డుపల్లి వెంకటయ్యబొడ్డుపల్లి వెంకట నారాయణబొడ్డుపల్లి వెంకన్న (టైలర్).లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం.బొడ్డుపల్లి పాపయ్య బొడ్డుపల్లి ఉపేందర్ (సరస్వతి స్కూల్)బొడ్డుపల్లి శ్రీకాంత్ బొడ్డుపల్లి పద్మబొడ్డుపల్లి అరుణబొడ్డుపల్లి రమేష్ బాబుబొడ్డుపల్లి సతీష్బొడ్డుపల్లి వీరలక్ష్మి.బొడ్డుపెల్లి ప్రేమ్ కుమార్ బొడ్డపెల్లి నర్సయ్య బొడ్డుపెల్లి ఉపేందర్ (ఓంగార్డ్ )బొడ్డుపెల్లి భద్రమ్మ మరియు ముత్యాలమ్మ తల్లి పూజారులు బొడ్డుపల్లి కుమ్మరి వంశీకులు.



# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం ప్రక్రియ

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29: రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం రోజు ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరైయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతంతో సమావేశాన్ని ప్రారంభించారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..పేదోళ్ల ఆత్మ గౌరవానికి ప్రతిక అయిన తెల్లరేషన్ కార్డును అర్హులకు మన ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్నారు. రైతులు ఆనందంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నమ్మి రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందియడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నరని అన్నారు. రాష్ట్ర ప్రజల పదేళ్ళ నిరిక్షణకు తెరదించి సూమారు 8లక్షల కొత్త కార్డులు జారి చేసింది మన ప్రజా ప్రభుత్వం, ఇప్పటికే మనం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సుమారు 11 లక్షల మందికి 1600 కొట్ల ఆరోగ్యశ్రీ సేవలు అందిచిందన్నారు. నియోజక వర్గంలో ఇవాల్టికి 7,500 కొత్తకార్డులు 18,000 కొత్త యూనిట్లు మొత్తంగా 45,000 యూనిట్లు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ప్రభుత్వ పథకాలని ప్రజల్లోకి తీసుకెత్తున్న జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు,అడిషనల్ కలెక్టర్ల భాస్కర్ రావు, వీరారెడ్డిలకి, ఆర్డీఓ కృష్ణారెడ్డికి, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# శివాలయ పునర్నిర్మాణ ఉత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం






తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి (పస్తం సాంబ),జూలై29: తొర్రూరు పట్టణంలోని పాటి మీద ఆలయంలో ఈ నెల 31వ తేదీన జరగనున్న శివాలయ దేవాలయ పునర్నిర్మాణ ఉత్సవాలకు హాజరు కావాలని, ఆలయ పునర్నిర్మాణ దాత పత్తి సమ్మయ్య మంగళవారం ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ సందర్భంగా, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామకృష్ణ కిషోర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులుకు పత్తి సమ్మయ్య మహోన్నతమైన దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ఆహ్వానం పత్రికలు అందజేసి రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పత్తి లక్ష్మణ్, నర్కుటి అబ్బస్వామి, నర్కుటి సాయిప్రకాష్, చిన్న గురవయ్య, పస్తం ఉప్పలయ్య, పస్తం జంప, తూర్పాటి వెంకటేశ్వర్లు,పేర్ల శ్రీనాథ్,పేర్ల సంతోష్తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం వారి మహా పాదయాత్ర

● సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే తిరుమల తిరుపతి మహా పాదయాత్ర

● 21వ మహపాదయాత్ర ఈ రోజు ప్రారంభించిన మెట్టు ఎల్లేష్ యాదవ్.



తొలి అక్షరం/సంగారెడ్డిజూలై 29 :డివిజన్ పరిధిలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సహోదరుడు ఎల్లేష్ యాదవ్ సీసాల రాజుని పూల మాల వేసి,శాలువాతో సన్మానించి యాత్రను ప్రారంభించారు. ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ సీసాల రాజు గత 20 సంవత్సరాలుగా ప్రతీ ఏటా పటాన్ చెరువు నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు కాలినడకన మహ పాదయాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు.ఇన్ని సంవత్సరాలుగా నిరాటంకంగా పాదయాత్ర నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని, చాలా గొప్పవిషయమని ఆయనను కొనియాడారు. ఆ వెంకటేశ్వర స్వామి వారే రాజుకి, వారి బృందానికి ఆ శక్తిని ప్రసాదిస్తున్నారని అన్నారు.21వ సంవత్సరపు ఈ మహపాదయాత్ర క్షేమంగా,ఏ ఇబ్బంది లేకుండా జరగాలని ఆ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# రాకేష్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



తొలి అక్షరం/హన్మకొండ జులై 29: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డిని 55 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డికి యూత్ నాయకులు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. రాకేష్ రెడ్డి ని కలిసిన వారిలో జిల్లా యూత్ నాయకులు నమిండ్ల అరుణ్, జక్కుల శాంతన్ యాదవ్, గుగులోతు కళ్యాణ్ నాయక్, కావాటి చరణ్, బూర రోషన్ గౌడ్, జెల్ల రాజు తదితరులు ఉన్నారు.

# తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో పోస్టులకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

తొలి అక్షరం/కొత్తపల్లి, జూలై 29: ప్రభుత్వ వైద్య విద్య సంచాలకులు, హైదరాబాద్ వారి అనుమతితో, తాత్కాలికవాక్-ఇన్ ఇంటర్వ్యూలు కాంట్రాక్టు పద్ధతిలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సిఎఎస్ (ఐసియూ) స్పెషలిస్ట్, మరియు సీనియర్ రెసిడెంట్ పోస్టులను భర్తీ చేయుటకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించబడును. (https://www.gmcknr. com/gmcknr.html www.gmcknr.com) నుండి అప్లికేషన్ ఫారం డౌన్లోడ్ చేసుకొని, పూర్తి వివరాలు పూరించి, 01-08-2025 ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్లు,రెండు (02) సెట్ల నకలు ప్రతులతో ప్రభుత్వ వైద్య కళాశాల, కొత్తపల్లి, కరీంనగర్ నందు జరిగే వాక్-ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావలసిందిగా కోరడమైనది. ఇట్టి నియామకాలు మెరిట్ మరియు రిజర్వేషన్ నియమా వళి (రూల్ ఆఫ్ రిజర్వేషన్) ప్రకారం నిర్వహించబడును. అభ్యర్థులు నోటిఫికేషన్కు సంబంధించిన తాజా అప్డేట్ల కోసం కాలేజ్ వెబ్సైట్ను క్రమం తప్పకుండా సందర్శించవలసిందిగా కోరడమైనదని కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# పంచాలి నగర్లో ఓపెన్ బూజింగ్ స్థల శుభ్రత కార్యక్రమం

తొలి అక్షరం/రేణిగుంట జులై 29:- పబ్లిక్ హెల్త్ పై శ్రద్ధ చూపిస్తూ రేణిగుంట పోలీసులు వినూత్నంగా ముందుకు వచ్చారు. రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ జయచంద్ర, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పంచాలి నగర్ ప్రాంతంలో ఓపెన్ బూజింగ్ స్థలాన్ని శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు స్థానిక పంచాయతీ సిబ్బందితో కలిసి స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు చైతన్యం కలిగించే ఉద్దేశంతో పాల్గొన్నారు. మలిన ప్రాంతాలు ప్రజారోగ్యానికి హానికరం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను కలిగించింది.

# ఘనంగా జూలో అంతర్జాతీయ పులుల దినోత్సవ వేడుకలు










**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై 29:** కాకతీయ జూలాజికల్ పార్క్, హనుమకొండలో అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. బి.మయూరి అధ్యక్షతన, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (ఎన్.జీ.ఓ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ, జనగాం ఇంఛార్జి జిల్లా అటవీ శాఖాధికారి అనూజ్ అగర్వాల్, ఐ.ఎఫ్.ఎస్ మాట్లాడుతూ.... పులుల సంఖ్య తీవ్రమైన స్థాయిలో తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలుగా నిలిచిన మరియు పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులలో కె. కృష్ణమాచారి (ఎఫ్.డి.ఓ, ఫ్లయింగ్ స్క్వాడ్, భద్రాద్రి సర్కిల్), డా. ఆచార్య రవికుమార్ (కేర్ అండ్ క్యూర్ ఫౌండర్, నార్కోటిక్స్), పి. వెంకటేశ్వరరావు (జాతీయ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లు ఆఫ్ ఇండియా, ఇందారపు నాగేశ్వరరావు (సంస్థాగత అధ్యక్షులు, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ), పిట్టల రవిబాబు (జాయింట్ సెక్రటరీ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ), మరియు సునీల్ మారపాక (ఔల్స్ సభ్యులు) ఉన్నారు.అతిథులందరూ అడవుల సంరక్షణలో పులుల ప్రాధాన్యత, జీవవైవిధ్యానికి అవి కలిగించే మేలు గురించి వివరంగా చర్చించారు. “సేవ్ టైగర్స్ – సేవ్ నేచర్” కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పులుల విభిన్న ఛాయాచిత్రాల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమాన్ని జూ పార్క్ సిబ్బంది, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ఇంఛార్జ్‌తో ఎమ్మెల్యే నాయిని సమావేశం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై29:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం తెలంగాణ పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా ఇంఛార్జ్‌గా నియమితులైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు ఇతర ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు.కరీంనగర్ జిల్లా ఇంఛార్జులుగా నియమితులైన సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, పదవుల కేటాయింపు తదితర అంశాలను ఈ సందర్భంగా వివరించారు. వరంగల్ జిల్లా, కరీంనగర్ జిల్లాల సంస్థాగత నిర్మాణం, పార్టీ పదవులు, డీసీసీ కమిటీ ఏర్పాటు అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

# స్కూల్ విద్యార్థి మృతి

## - యాజమాన్యంపై తల్లిదండ్రుల ఆరోపణలు,ధర్నా



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి (పస్తం సాంబ),జూలై29:** తొర్రూర్ పట్టణంలోని అభ్యాస్ స్కూల్‌లో చదువుతున్న బానోతు వెంకట చైతన్య అనే విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.గత మూడు సంవత్సరాలుగా ఇదే స్కూల్‌లో చదువుతున్న చైతన్య, గత ఆదివారం రాత్రి ఎలుకల మందు తాగి స్పృహ కోల్పోయినట్లు తెలుస్తోంది.వెంటనే స్పందించిన స్కూల్ యాజమాన్యం విద్యార్థిని పట్టణంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అయితే, విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో, హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తరలించమని సూచించారు. ఈ క్రమంలో, స్కూల్ యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు “మీ అబ్బాయికి ఫుడ్ పాయిజన్ అయింది” అని మాత్రమే చెప్పి, హైదరాబాద్ తీసుకువెళ్లేందుకు రమ్మని కోరారు.హైదరాబాద్‌కు తరలిస్తుండగా, సోమవారం రాత్రి విద్యార్థి మృతి చెందాడు. తమ కుమారుడి మరణంతో తీవ్ర మనస్తాపానికి గురైన తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు. అనంతరం స్కూల్ ఆవరణలో విద్యార్థి మృతదేహాన్ని ఉంచి ధర్నా నిర్వహించారు. తమ కుమారుడు మృతి చెందడానికి స్కూల్ యాజమాన్యమే కారణమని, తమ కుమారుడి మృతి పట్ల అనుమానం ఉందని, తమకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# జర్నలిజమా...! నీ దారెటు?




- బజారున పడుతున్న నాలుగో స్తంభం ప్రతిష్ట
- జర్నలిస్టు కావాలి అనుకునే వారికి కనీస విద్యార్హత లేకపోవడం బాధాకరం
- నిరక్షరాస్యులైనా, వ్రేలి ముద్ర పరిజ్ఞానమైనా టార్గెట్లు పూర్తి చేస్తే చాలు
- రిపోర్టర్ ఉద్యోగం క్షణాల్లో వచ్చేస్తుంది
- ఇది పలు యాజమాన్యాల తీరు
- ఫలితంగా ప్రజల్లో జర్నలిజం అంటేనే నవ్వుల పాలవుతున్న వైనం
- ఈ పరిస్థితుల్లో కనీస విద్యార్హత నిర్దేశించి అటువంటి వారికే
- అక్రిడేషన్లు మంజూరు చేసేలా జీవో జారీ చేయాలి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 29:** సమాజాభివృద్ధికి బాటలు వేసే మీడియా విలువలు రాను రాను మరింత దిగజారిపోతున్నాయి. గౌరవప్రదమైన వృత్తిగా, సమాజాన్ని ప్రభావితం చేసే జర్నలిజం దారెటు అనేది అర్థం కావడం లేదు. జర్నలిస్ట్ కావాలి అనుకునే వారికి కనీస విద్యార్హత నిర్దేశించకపోవడం, టార్గెట్లు పూర్తి చేస్తే సక్సెస్ ఫుల్ జర్నలిస్ట్ గా యాజమాన్యాలు రెడ్ కార్పెట్ వేయటం సమాజానికి మూల స్తంభంగా పిలువబడే మీడియా పరువు ప్రజల్లో నవ్వుల పాలవుతోంది. సమాజాభివృద్ధిలో ప్రధానంగా నాలుగు స్తంభాలను నిర్ణయించారు. మొదటిది శాసనమండలి, రెండవది కార్యనిర్వహక, మూడవది న్యాయవ్యవస్థ, నాలుగవది మీడియాగా పేర్కొనడం జరిగింది. సమాజానికి మూల స్తంభం (ఫోర్త్ ఎస్టేట్) అని కూడా మీడియాను అభివర్ణిస్తారు. మొదటి మూడు వ్యవస్థలు సక్రమంగా పనిచేయక పోయినప్పటికీ వాటిని సక్రమమైన మార్గంలో నడిపించే వ్యవస్థగా మీడియాను మూలస్తంభంగా అభివర్ణించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న మీడియా వ్యవస్థ జర్నలిజం నేడు ప్రక్క దారి పడుతోంది. పట్టింది. మూల స్తంభం పటిష్టంగా ఉండి మిగిలిన వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన నాలుగో స్తంభం కునారిల్లుతోంది. దీనికి అనేక కారణాలు లేకపోలేదు. ప్రధానంగా జర్నలిస్టు కావాలి అనుకునే వారికి ఒక విద్యార్హత లేకపోవడం ఒక కారణమైతే, రాజకీయం అనే చట్రం క్రింద మీడియా స్వేచ్ఛ బందీ కావటం మరో కారణం. పోలీస్ రికార్డుల్లో కేసులు నమోదయి ఉన్నవారిని సైతం జర్నలిస్టుగా పలు యాజమాన్యాలు ఉద్యోగాలు ఇవ్వటం ఫలితంగా మీడియా పరువు బజారున పడటం ఇది ఒక కారణంగా చెప్పవచ్చు.నేను జర్నలిస్ట్ కావాలి విద్యార్హత ఏమిటి? ఇక ఎవరైనా వచ్చి నేను జర్నలిస్టు కావాలి. విద్యార్హత ఏమిటి అని అడిగితే సమాధానం దొరకదు. ఎందుకంటే జర్నలిస్టు కావాలి అనుకునే వారికి ప్రభుత్వం కానీ, మీడియా యాజమాన్యాలు కానీ కనీస విద్యార్హతను ఇంతవరకు నిర్దేశించలేదు. దీని వలన ఓనమాలు రాని వారికి, టెన్త్ ఫెయిల్ అయిన వారికి సైతం పలు మీడియా యాజమాన్యాలు అందిన కాడికి పుచ్చుకొని ఐడి కార్డులు ఇచ్చేసి సమాజం మీదకు పంపుతున్నాయి. ఇదే అదునుగా చేసుకుని వార్త అంటే తెలియని వారు, అక్షరం ముక్క రాయటం రానివారు సామాజిక స్పృహ మచ్చుకైనా లేని వారు సైతం బెదిరించటం, ఎజెండాగా చేసుకుని జర్నలిస్టుగా రాణిస్తున్నారు. జర్నలిజం పరువును బజారున పడేస్తున్నారు. ఇప్పటికే పడేశారు. గౌరవమైన వృత్తిగా సమాజానికి మూలస్తంభంగా పిలువబడే మీడియా వీరి అరాచకాలు దాటికి కృంగిపోతోంది. బయటకు వెళ్తే చాలు జేబులో ఉన్న ఐడీ కార్డు చూపించి, సామాన్యులు మొదలుకొని వ్యాపారుల వరకు బెదిరించటం, స్వీయ లబ్ది పొందటం పరమావధిగా మారుతుంది. ఇదంతా యాజమాన్యాలకు తెలియదా అంటే పొరపాటే. వారు అడిగినటువంటి సంవత్సరం చందాలు, ప్రకటనలు చేస్తే మీ ఇష్టం అన్న చందంగా స్వేచ్ఛను ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. పత్రికా స్వేచ్ఛ స్థానంలో బెదిరించే స్వేచ్ఛ చేరిందని చెప్పటంలో ఏ సందేహం లేదు. అడిగినన్ని డబ్బులు చెల్లిస్తే సన్మానాలు చేసి మరి కేసులు ఉన్నవారికి సైతం రిపోర్టర్ గా ఐడి కార్డు , అక్రిడిటేషన్ సైతం ఇచ్చేస్తూ, స్వలాభాన్ని పొందుతున్నారు. దీనిని క్యాష్ చేసుకుంటూ బడ్డీ కొట్లు,మాంసం, చేపల మార్కెట్లు, ఇతర స్టాల్స్, రేషన్ మిల్లులు, నూనె దుకాణాలు వద్ద ఆయా కార్డులు చూపుతూ, బెదిరింపులకు తెరలేపుతున్న దుస్థితి నెలకొంది. అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి వార్తలు ప్రచురించి వాటి పరిష్కారానికి మార్గం చూపితే ఎవరూ కాదనరు. కానీ ఐడీ కార్డు చూపి బ్లాక్ మెయిలింగ్ కు దిగటం వృత్తిని నవ్వుల పాలు చేయడంతో పాటు మిగిలిన జర్నలిస్టులకు కూడా ఆ మరకలను అంటించిన వారవుతున్నారు.దీనిని చూసి జర్నలిస్టులు అందరూ ఇంతే ఉంటారు అనుకుంటా అంటూ సామాన్యులు ముక్కున వేలేసుకునే పరిస్థితి కనిపిస్తోంది. దీని ప్రభావం మిగిలిన జర్నలిస్టులపై కూడా పడటం నిజంగా బాధాకరం. కనీస విద్యార్హత ఉంటేనే అక్రిడేషన్ ఈ నిబంధన తెస్తేనే కొంతైనా మార్పు.! స్లీపర్ ఉద్యోగానికి సైతం ఏడవ తరగతి లేదా పదో తరగతి విద్యార్హతను నిర్దేశిస్తున్నారు. కానీ పవిత్రమైన వృత్తిగా భావించే సమాజాన్ని ప్రభావితం చేస్తూ, అనేక సమస్యల పరిష్కారానికి నాంది పలికే జర్నలిస్టు ఉద్యోగానికి విద్యార్హత నిర్దేశించలేదు. ఇకనైనా ప్రభుత్వాలు దృష్టి సారించాలి. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉంటూ, ఈ శాఖలో అనేక విప్లవాత్మక మార్పులు సమూలంగా తీసుకువస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇదే కోణంలో మండల స్థాయి విలేఖరికి కనీస విద్యార్హత ఇంటర్మీడియట్, జిల్లా స్థాయి విలేఖరికి డిగ్రీ నిర్దేశిస్తూ జీవో తీసుకురావాలి. అలా విద్యార్హత ఉంటేనే అక్రిడేషన్ ఇచ్చేలా నిబంధన రూపొందించాలి. ఈ నిబంధన పాటించకుండా కనీస విద్యార్హతలు లేని వారికి ఐడి కార్డ్ జారీ చేసే మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. దీనివలన సమాజంలో జర్నలిజానికి విలువ పెరగటంతో పాటు స్క్రాప్ బ్యాచ్ కొంతైనా తగ్గే అవకాశం ఉంటుంది.

# ఆపరేషన్ సిందూర్‌పై సందేహాలా..?

- ఉగ్రమూకలను అణచివేస్తే సంతోషించరా
- మాజీ హోంమంత్రికి ఉగ్రవాదుల ఉనికిపై అనుమానాలా
- లోక్‌సభలో సిందూర్ అమిత్ షా ప్రసంగం
- చిందబరం వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్
- ముగ్గురు పహల్గా ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై29:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకా రణంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ చేపట్టిన ఆపరేషన్‌పై విపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తాయను కుంటే.. సందేహాలు వ్యక్తం చేస్తున్నాయంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిషా మాట్లాడారు. విపక్ష ఎంపీల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదులను మట్టు–బెడితే ఆనందం వ్యక్తం చేస్తారనుకున్నానని.. కానీ విపక్ష సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలంటూ హితవుపలికారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం వారిలో కనిపించలేదని చెప్పారు. ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు.. ఆధారాలు ఉన్నాయా అన్న చిదంబరం ప్రశ్నకు అమిత్ షా స్పందించారు. పాక్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. పాక్‌కు క్లీన్‌చిట్ ఇవ్వాల్సిన అవసరం ఏంటంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి కొన్ని పాక్ వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నామని అమిత్‌షా క్లారిటీ ఇచ్చారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు– కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. పహల్గాం ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడించారు. పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి చంపారు. మతం, పేరు అడిగి మరీ చంపడం దారుణం. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని హతమార్చాం. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు’ అని అమిత్ షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయనుకున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ సమీపంలో ఉన్న హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు– నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో గడిచిన నెలరోజులుగా ఆ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. లష్కరే, జైషే ఉగ్రవాదుల కదలికల కోసం గడిచిన 14 రోజులుగా మరింత ముమ్మరంగా నిఘాను పెంచాయి. ఈ క్రమంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో రెండు రోజుల కిందట అనుమానస్పద కమ్యూనికేషన్లను భారత సైన్యం పసిగట్టింది. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు– పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు– అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు– పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. అమాయక పౌరులపై దాడులు చేస్తే మా ప్రతి స్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరించారు. విపక్ష ఎంపిల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం దాడి బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకున్నామని, పహల్గాం దాడి ఘటనను వెంటనే ఎన్‌ఐఎకు అప్పగించామని వివరించారు.ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగ్రవాదుల నుంచి పాక్‌లో తయారైన పత్రాలు, చాక్లెట్లు– స్వాధీనం చేసుకున్నామని, కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని అమిత్ షా చురకలంటించారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు గమనించి కాంగ్రెస్ నేతలు మాట్లాడాలని సూచించారు.ఆపరేషన్ సింధూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరంగా చెప్పారని, పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందారని, మృతుల్లో నేపాల్ వ్యక్తి కూడా ఉన్నారని తెలియజేశారు. పహల్గాం దాడి కేవలం పర్యాటకులపై కాదు అని, దేశంపై దాడి పరిగణించాలని, పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఆనాడు 140 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడును ప్రధాని మోడీ వివరించారని అమిత్ షా గుర్తు చేశారు. పాక్‌పై దాడులు చేసేందుకు భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మే 7న ఆపరేషన్ సింధూర్ చేపట్టామని, 9న ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేశామని, మన భద్రతా దళాల దాడుల్లో ఒక్క పాక్ పౌరుడు కూడా మరణించలేదన్నారు. పాక్‌లో వందల కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామన్నారు.